# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వలన ప్రమాదం



జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "ఎమర్జింగ్ ఆపర్చునిటీస్ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ అండ్ గ్లోబల్ ఇండస్ట్రీ ట్రెండ్స్ ఇన్" అంశంపై బుధవారం, న్యూ సెమినార్ హాల్‌లో ఉపన్యాసాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆదరణీయ ఉపకులపతి డా. టి.కె.కె. రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన ఐటీ రంగంలో వేగంగా మారిపోతున్న కెరియర్లు మరియు కోర్ ఇంజనీరింగ్‌లో ఉన్న స్థిరత మధ్య తేడాలను విశదీకరించారు. ప్రారంభంలో ఉన్నాక ఆకర్షణీయ వేతనాలు ఇచ్చే ఐటీ రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వలన శీఘ్రంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని చెప్పారు.

ఓ ప్రముఖ సంస్థలో ఎ1టీమ్ తాము రూపొందించిన విభాగంలో పలువ ఉద్యోగాలు కోల్పోయిన ఉదాహరణను ప్రస్తావించారు. మెకానికల్, సివిల్, పెట్రోలియం వంటి కోర్ ఇంజనీరింగ్ శాఖల్లో మూడు నాలుగు సంవత్సరాల అనుభవం తర్వాత, ఉద్యోగుల స్థిరత్వత, నైపుణ్య విలువ మరింత పెరుగుతుందని వివరించారు. సమీపంలో ఉన్న ఓ పెట్రోలియం-ప్లాంట్ డిజైన్ సంస్థ ఐదుగురు ఉద్యోగుల నుంచి ఐదేళ్లలో 800 మందికి పెరిగిన ఉదాహరణను ఇచ్చారు. విద్యార్థుల అభివృద్ధికి ఆ సంస్థ విస్తృతంగా సీ ఎస్ ఆర్ కార్యకలాపాల ద్వారా మద్దతు ఇస్తోందని అన్నారు.ఎ1 ఆధారిత జనరేటివ్ డిజైన్ టూల్స్‌తో ఎ ఎన్ ఎస్ వై ఎస్ వంటి సాఫ్ట్‌వేర్ల వినియోగం వల్ల డిజైన్ పనుల్లో వేగం, ఖచ్చితత్వం పెరిగిందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడిన వ్యక్తి శ్రీ నవీన్ మున్నంగి, ప్రఖ్యాత గ్లోబల్ ఇండస్ట్రియల్ లీడర్, ప్రస్తుతానికి సంస్థలో గ్లోబల్ ప్లాంట్ పీర్స్ ఆపరేషన్స్ లీడర్ ట్రావెలర్ ఆవిటిక్స్ హెడ్‌గా సేవలందిస్తున్నారు.

తన ప్రసంగంలో, నవీన్ మున్నంగి మెకానికల్ ఇంజనీరింగ్ ఇప్పుడు ఏవిధంగా డిజిటల్ రంగాలతో కలుస్తూ బహుశాఖా వ్యాప్తి సాధిస్తోందో వివరిస్తూ, పలు ముఖ్య అంశాలపై దృష్టి సారించారు.ఆయన పరిశ్రమలలోని తాజా ధోరణులను వివరించడమే కాకుండా, విద్యార్థులు ఫండమెంటల్స్‌లో బలంగా ఉండాలనీ, మారుతున్న సాంకేతికతలతో సమన్వయం సాధించాలనీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డా. బాలునాయక్, డా. పి. భ్రమర, డా. టి. రాజీ, శ్రీ ఎం.టి. నాయక్, డా. ఎం. ఇందిరారాణి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డా. ఎస్. నాగ శరదా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా ముగించారు.

# కోర్ కోర్సులతోనూ అద్భుతాలు చేయొచ్చు



సదస్సులో వీసీ టీకేకే రెడ్డి, గ్లోబల్ ఇండస్ట్రియల్ లీడర్ నవీన్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కోర్ కోర్సులతోనూ అద్భుతాలు చేయొచ్చని జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. కళాశాల మెకానికల్ విభాగం 'ఎమర్జింగ్ ఆపర్చునిటీస్ ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్ అండ్ గ్లోబల్ ఇండస్ట్రీ' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కోర్ ఇంజినీరింగ్ ప్రాముఖ్యత, ఐటీ రంగంలో మార్పులను వివరించారు. గ్లోబల్ ఇండస్ట్రియల్ లీడర్ నవీన్ మున్నంగి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. నాగశారద, డాక్టర్ బాలునాయక్, డాక్టర్ భ్రమర, రాంజీ, ఎం.టి. నాయక్, ఇందిరారాణి తదితరులు పాల్గొన్నారు.

# మెకానికల్ విభాగానికి మంచి భవిష్యత్



యూనివర్సిటీలో నిర్వహించిన సెమినార్‌లో పాల్గొన్న వీసీ కిషన్ కుమార్ రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 11 : మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి మంచి భవిష్యత్ ఉంటుందని జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి.కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎమర్జింగ్ ఆపర్చునిటీస్ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ అండ్ గ్లోబల్ ఇండస్ట్రీ ట్రెండ్స్' అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐటీ రంగం.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో శీఘ్రంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని, మెకానికల్ సివిల్ విభాగాల్లో ఎప్పటికీ అవకాశాలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో నవీన్ మున్నంగి, బాలునాయక్, భ్రమర, రాంజీ, ఎంటీ నాయక్, ఇందిర రాణి పాల్గొన్నారు.